

2 లో

గిరిజన బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ అన్సారియా

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఆగష్టు : 08 గురువారం సంపుటి : 28 సంచిక : 189

# విద్యాబుద్ధులు నేర్పుతారనుకుంటే





# చపాతీలు చేయిస్తారా

## - అధ్యాపకులు,వసతి గృహ నిర్వాహకులపై రాష్ట్ర ఎస్టీ నాయకులు శంకర్ నాయక్ ఆగ్రహం

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: గిరిజన పాఠశాలలో విద్యార్థులతో చపాతీలు చేయించిన విషయం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.పాఠశాలలో గిరిజన విద్యార్థులతో వంట పనులు చేయిస్తే కొందరు మాత్రం పార్టీ రంగు పులిమి మరి ఈ విధంగా పనులు చేశారని పత్రిక ముఖంగా తెలియజేశారు. దీంతో రాష్ట్ర ఎస్టీ నాయకులు శంకర్ నాయక్ బుధవారం పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు తమతో ప్రతివారం పనులు చేయిస్తున్నారని వారు తెలిపారు. తామే స్వచ్ఛందంగా పనులు చేస్తున్నామని తెలియ చేస్తున్నారంటే సంబంధిత పాఠశాల అధ్యాపకుల పని తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ విషయమై అధ్యాపకుల పనితీరుపై మండిపడ్డారు. తమ క్రింది స్థాయి నుండి వచ్చామని తమకు తిండి లేకున్నా కూడా విద్యార్థుల అభ్యున్నతికై హాస్టల్లో చేర్పించారని కానీ హాస్టల్ నిర్వాహకులు ఇలా విద్యార్థులతో వంట పనులు చేయించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.అబద్ధం చెప్పడానికి నిర్వాహకులు సిగ్గుపడాలని ఆయన అన్నారు.
కేవలం ఆదివారం నాడే పనులు చేపిస్తున్నారని విద్యార్థులతో చెప్పించిన విషయం తనకు అర్థమవుతుందని కానీ ఇలా చేయటం సమంజసం కాదని ఆయన అన్నారు. అధికారులను కన్నతండ్రివలె భావించి చిన్నారులను పాఠశాలలో చేర్పించారని కానీ అధికారులు చేసిన విషయం చరిత్ర మర్చిపోదన్నారు.చేసిన తప్పిదాన్ని మరుగున పరచడానికి ఇతరులపై నెపం నెట్టడం మరి దారుణమని ఆయన అన్నారు. చేసిన తప్పిదం అధికారులను మందలించవలసింది పోయి ఇతరులు మరోరకంగా తప్పులు చేశారు వారి తప్పిదం అంటూ పత్రిక ముఖంగాప్రకటనలు చేయడం బాధ్యత కలిగిన నాయకులు చేయవలసిన పనేనా అని ఆయన అన్నారు. ఇటువంటి తప్పిదాలు మరో మారు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు.
ముందుగా 2 లో

## ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవంలో

# పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల




అగ్ని న్యూస్, గిద్దలూరు: మండలంలోని సంజీవరాయునిపేట పంచాయతీలోని దంతెరపల్లె గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల


2 లో

## ఉపాధ్యాయుడి నిర్లక్ష్యం

# కంటి చూపు పోగొట్టుకున్న విద్యార్థి

- ఆపరేషన్ తప్పదని తెలిపిన వైద్యులు, వైద్యం చేయించేందుకు నిరాకరించిన ఉపాధ్యాయుడు
- పాదిలి ప్రభుత్వ పాఠశాలలో ఘటన
- కలెక్టర్ స్పందన కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు ఫిర్యాదు
- ఆలస్యంగా వెలుగు లోకి వచ్చిన సంఘటన









2 లో

## గిరిజన బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ అన్సారియా

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణం లోని ముండ్లపాడు రోడ్డు ఆదర్శ బీడీ కాలేజీ పక్కన గల గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ను కలెక్టర్ తమీమ్ అన్సారియా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి అని అన్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు.

## విద్యాబుద్ధులు నేర్పుతారనుకుంటే చపాతీలు చేయిస్తారా

మొదటి పేజి తరువాయి

గిరిజన పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధికి అధ్యాపకులు చేసిన విషయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి విద్యలో వెనుకబడి ఉండడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం 9, 10 తరగతిలో చదివే విద్యార్థులు సైతం తెలుగు చదవకపోవడం ఏంటి అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన విషయాలపై తాను ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డి ఎల్ డి ఓ బి వి ఎన్ సాయికుమార్, తహసిల్దార్ ఎం హరిబాబు, సర్పంచ్ రామావత్ అరుణాబాయితో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి నిర్లక్ష్యం కంటి చూపు పోగొట్టుకున్న విద్యార్థి

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,పొదిలి: పొదిలి జెడ్పీ హైస్కూల్ తొమ్మిదవ తరగతి చదువుతున్న పదిరి రామ్ లక్ష్మణ్ అనే విద్యార్థిని లెక్కల మాస్టారు సురేష్ బెత్తంతో కొట్టడంతో ప్రమాదవశాత్తు అది కంటికి గాయమైంది.ఆ సంఘటన జరిగిన వెంటనే తాత్కాలిక వైద్యం చేయించారు. మొదట తేలికగా తీసుకున్న మరుసటి రోజు కన్ను సరిగా కనపడకపోవడంతో విద్యార్థి తల్లిదండ్రులకు తెలిపాడు. తల్లితండ్రులు ఉపాధ్యాయుడిని ప్రశ్నించడంతో జరిగిన సంఘటన యాదృచ్ఛికంగా జరిగిందని విద్యార్థి వైద్య ఖర్చులు నేనే బరాయిస్తానని భరోసా కల్పించడంతో తల్లిదండ్రులు ఒంగోలు ప్రైవేటు వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు. అయితే వైద్యులు ఆపరేషన్ చేయాలని కంట్లో నరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని,శస్త్ర చికిత్స అనంతరం చూపు వస్తుందని ఖచ్చితంగా చెప్పలేమని తెలియజేయడంతో బాధిత విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుడిని సంప్రదించగా నిర్లక్ష్యంగా సమాధానం చెపుతూ తనకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించడంతో తల్లిదండ్రులు ఒంగోలు స్పందనలో ఫిర్యాదు చేశారు.ఈ సంఘటన గత నెల జులై లొ జరిగింది. అప్పటినుంచి విద్యార్థి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడు. కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. విద్యార్థికి ఇప్పటికైనా మెరుగైన వైద్యం అందించి చుపుకొల్పొయిన విద్యార్థికి న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## తహసీల్దార్ ఎం.హరిబాబుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రెస్ క్లబ్ అసోసియేట్స్



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: మండల తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం హరిబాబును ఎర్రగొండపాలెం ప్రెస్ క్లబ్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కలిసి దుశ్శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు ప్రకాష్, సర్దార్, వెంకట్ నాయుడు, అధ్యక్షులు కాకర్ల కోటయ్య, ఉపాధ్యక్షులు షరీఫ్, కృపాదానం , జనరల్ సెక్రెటరీ రియాజ్, జాయింట్ సెక్రటరీ శేఖర్, కోశాధికారి పొట్టి రవికుమార్,కమిటీ సభ్యులు నాసరయ్య,షమిఉల్లా, రమేష్ పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల

మొదటి పేజి తరువాయి

అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు, గ్రామస్థులు పూలమాల, శాలువాలు వేసి మేళతాలాలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, నంది శ్రీను, కడియం శేషగిరి,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాలి




### - 139 బీసీ కులాల జేఏసీ డిమాండ్

అగ్ని న్యూస్,ఒంగోలు: ఒంగోలులోని ఎంసీఏ భవన్ లో 139 బీసీ కులాల జేఏసీ ఆధ్వర్యంలో మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేయాలని అలాగే అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను ప్రకాశం జిల్లాలో కలపాలని రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం నూతన జిల్లాల ఏర్పాటు అశాస్త్రీయం గా చేసిందని దాని వల్ల ఒంగోలుకు 35 కిలోమీటర్లు దూరంలో ఉన్న కందుకూరు ప్రజలు130 కిలోమీటర్లు దూరం లోని నెల్లూరు జిల్లాకు వెళ్ళవలసి వస్తుందని, అలాగే 30 కిలోమీటర్లు దూరంలో ఉన్న అద్దంకి ప్రజలు 100 కిలోమీటర్లు దూరంలో ఉన్న బాపట్ల జిల్లాకు వెళ్ళవలసి వస్తుందని దీనివల్ల పనుల కోసం జిల్లా కేంద్రాలకు వెళ్ళవలసిన పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల సమయం లో మార్కాపురం వచ్చిన ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మార్కాపురాన్ని జిల్లా కేంద్రం గా చేస్తానని హామీ ఇచ్చినందున ఆలస్యం చేయకుండా ముఖ్యమంత్రి వెంటనే ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసి కందుకూరు, అద్దంకి లను ప్రకాశము జిల్లాలో కలిపి ఈ ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని డిమాండ్ చేశారు. యం ఆర్ పి ఎస్ నాయకులు తొరటి ఆనంద్ మాట్లాడుతూ 139 బీసీ కులాల జేఏసీ చేస్తున్న కార్యక్రమానికి యం ఆర్ పి ఎస్ తరపున మా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని వెంటనే మార్కపురాన్ని జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ జేఏసీ జిల్లా అధ్యక్షుడు చిరుమామిళ్ళ గోపికృష్ణ యాదవ్, 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓ. వెంకటయ్య, పిన్నిక శ్రీనివాసులు, దూళ్ళ అప్పారావు, జంగాల బాలయ్య, బొల్లవరం రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు తహసీల్దార్ ఎం. ఆంజనేయ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు తహసీల్దార్ గా ఎం. ఆంజనేయ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఆయన కు ముందుగా రెవెన్యూ సిబ్బంది శాలువా, పూలమాలలతో సన్మానించి స్వాగతం పలికారు .

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# పేదలకు భోజన వితరణ



అగ్ని న్యూస్,మార్కాపురం: అందరి దేవుడు ఒక్కరే అనే నినాదంతో అన్నం పరబ్రహ్మ స్వరూపమని భావించి ఏ ఒక్కరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో ఆకలితో ఉన్న ఏ జీవికైనా పట్టెడు అన్నం పెట్టినచో ఆ పరమాత్ముని ఆకలి తీర్చినట్లే అని భావిస్తూ బుధవారం పట్టణానికి చెందిన పుప్పాల రోహిత్ కు ఉద్యోగం వచ్చిన సందర్భంగా వారి తండ్రి పుప్పాల దేవానంద్ ఆర్థిక సహకారంతో మార్కాపురం పట్టణంలోని వీధుల వెంబడి రోడ్లమీద నివసిస్తూ అనాధలకు వృద్ధులకు నిరుపేదలకు భోజన సదుపాయం కల్పించి వారి యొక్క ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా పుప్పాల రోహిత్ దేవానంద్ లను ఆ దేవుడు చల్లని దీవెనలు ప్రసాదించాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ దేవున్ని మనస్ఫూర్తిగా కోరారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన తహసిల్దార్



అగ్ని న్యూస్, మార్కాపురం: ఇటీవల తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన కే చిరంజీవి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కందులను నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్ కు సూచించారు.

# బి సి సంఘం ఆధ్వర్యంలో బీపీ మండల్ డే




అగ్ని న్యూస్,మార్కాపురం: బీసీల ఆరాధ్య దైవంగా చెప్పబడుతున్న బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వరి ప్రసాద్ మండల్ యాదవ్ మండల కమిషన్ సిఫార్సులను 1990 సంవత్సరంలో ఇదే రోజు అప్పటి రాష్ట్రపతి జ్ఞానీ జైల్ సింగ్ కు సమర్పించారు. ఆ తర్వాతే అప్పటి ప్రధాని వీపీ సింగ్ ప్రభుత్వం బీసీలకు 27% రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీపీ మండల్ డే గా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి బీసీలు నిర్వహిస్తున్నారు.బీపీ మండల్ ఇచ్చిన మండల కమిషన్ సిఫార్సులు 40 కి గాను కేవలం ఒకే ఒక సిఫార్సును అమలు చేస్తున్నటువంటి పరిస్థితి ఆనాటి నుండి నేటి వరకు ఉన్నది.మండల్ సిఫార్సుల్లోని మిగతా 39 అంశాలను కూడా బీసీ ప్రజల ఉన్నతి కోసం అందుబాటులోకి తేవాలని ఎన్నో బీసీ సంఘాలు దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్నా ఫలితం శూన్యమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్ తెలిపారు.బుధవారం మండల్ డే పురస్కరించుకొని బీపీ మండల్ యొక్క చిత్రపటానికి నివాళులర్పించి ఆయన ప్రసంగిస్తూ దేశంలో బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు అమలు చేయాలంటే ఇప్పుడు ఉన్నటువంటి బీసీ ప్రధాని ఎప్పటి నుంచో ఉన్నటువంటి డిమాండ్ ను అందుబాటులోకి తీసుకుని వచ్చి పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టి బిసి రిజర్వేషన్లను అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని అనేక చోట్ల బీసీ బాలుర బాలికల ఉన్నత పాఠశాల చదువుల స్థాయిలో వసతి గృహాలు లేకుండా ఉన్న కారణంగా అనేకమంది పాఠశాల విద్యకు దూరంగా ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆలోచించి బీసీ వసతి గృహాలను శాశ్వత భవనాలలోఏర్పాటు చేయాలని కోరారు.డివిజన్ కేంద్రమైన మార్కాపురంలో బాలికలకు వసతి గృహం లేని కారణంగా అనేకమంది బాలికలు పుల్లలచెరువు, ఎర్రగొండపాలెం త్రిపురాంతకం వంటి దూర ప్రాంతాల నుంచి కూడా చదువుకోడానికి మార్కాపురం వచ్చి వసతి గృహం లేని కారణంగా వెనుతిరిగి వెళ్ళిపోతున్నటువంటి పరిస్థితులు గమనిస్తున్నామని ఈ విషయంపై సంబంధిత అధికారులు, నాయకులు ప్రత్యేకమైన దృష్టి సారించాలని,బీసీల వసతి గృహాలను శాశ్వత భవనాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నుంచి నిధులు సాధించాలని కోరారు.బీసీ రిజర్వేషన్లను పొందినటువంటి వారు పొందబోతున్నటువంటి వారు తప్పనిసరిగా బీసీ రిజర్వేషన్లకు కారణమైనటువంటి బీపీ మండల్ యాదవ్ ను గుర్తుంచుకోవాలని ఆయన స్ఫూర్తితో ఆయన ఇచ్చినటువంటి మండల కమిషన్ సిఫార్సులతో లబ్ధి పొందుతున్నటువంటి మనందరం మిగతా బీసీల ఉన్నతి కోసం విద్యా ఉద్యోగ రంగాలలో సరైన అవకాశాల కోసం వివిధ బీసీ సంఘాలతో కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు ఇల్లూరి రంగస్వామి గౌడ్, ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ఇటీవల పదవి విరమణ చేసిన తొండమల్లి పెద్ద వెంకటేశ్వర్లు , గోసువెంకట సుబ్బారావు యాదవ్ ,నాగం రామకృష్ణ వెంకటేష్ రవి ప్రకాష్ రాంబాబు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడులో గల తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ బి. జయవర్ధన్ ను జనసేన నాయకులు చీకటి శివాకాశీ, గుంటు మోషే,కొండెబోయిన సునీల్ గంజర పల్లి మహేష్,పొదిలి సాయి, పాండు, గద్దం రామాంజనేయులు, వెంకటేష్ లు శాలువాతో పుష్ప గుచ్ఛం తో అభినందనలు తెలిపారు. మండలంలోని రెవెన్యూ సమస్యలు పరిష్కరించి,ప్రజల కు అండగా ఉండాలని ఆకాంక్షించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## గోవుల అక్రమ రవాణాను అడ్డుకున్న బిజెపి నాయకులు





అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలో గోవుల అక్రమ రవాణాను బిజెపి నాయకులు అడ్డుకున్నారు. కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ నుంచి హిందూపురం కు ఓ కంటైనర్ లో తరలిస్తున్న 60 ఆవులను బిజెపి నాయకులు రక్షించారు. మాంసాహార విక్రయాలకు ఈ గోవులను తరలిస్తున్నట్లుగా అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై బిజెపి నాయకులు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, నియోజక వర్గ కో కన్వీనర్ గుమ్మా రాముడు,పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ,రూరల్ మండలం అధ్యక్షులు కె తిరు పాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రాచర్ల కాసులు, పట్టణ ఉపాధ్యక్షులు ఏం.వి రమణ, ఎన్డీఏ కూటమి నాయకులు గడ్డం భాస్కర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు వై.పీ రంగయ్య పాల్గొన్నారు.



## తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఆవుల సురేష్

అగ్ని న్యూస్, కొనకనమిట్ల: కొనకనమిట్ల మండల తహసీల్దార్ గా ఆవుల సురేష్ బుధవారం బాధ్యత చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి తన పరిధిలో సహాయసహకారాలు అందిస్తా అని అన్నారు. కార్యాలయ సిబ్బంది, నూతన తహసీల్దార్ కు ఘన స్వాగతం పలికారు
.

## ఎన్నికల విధుల వేతనాలు అందేలా చూడాలని కలెక్టర్ కు వీడియో గ్రాఫర్ల వినతి



అగ్ని న్యూస్, గిద్దలూరు: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రకాశం జిల్లా గిద్దలూరు లో, అన్నిహో నియోజకవర్గాల వారీగా ఎన్నికల విధులకు వీడియో తీసిన వీడియో గ్రాఫర్లకు రావలసిన వేతనాన్ని ఇంకా ప్రభుత్వం నుండి పూర్తిగా అందలేదని జిల్లాలోని అన్ని మండలాల ఫోటోగ్రఫీ నాయకులు, గిద్దలూరు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు, ఎన్నికల విధులు నిర్వహించిన ఫోటోగ్రాఫర్లు అందరూ జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలసి తమకు రావలసిన వేతనానికి సంబంధించిన బకాయిలు త్వరగా ఇప్పించవలసిందిగాహో కలెక్టర్ కు విన్నవించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ సభ్యులు భాను ప్రభాకర్, మల్లీ ,మస్తాన్, ప్రతాప్, యవాన్ తదితర ఫోటోగ్రాఫర్లు, ఎన్నికల విధులకు వీడియో తీసిన వీడియో గ్రాఫర్లు హాజరయ్యారు.

## పుట్టిన బిడ్డకు తల్లిపాలే మొదటి టీకా



అగ్ని న్యూస్,మార్కాపురం: పుట్టిన బిడ్డకు తల్లిపాలే మొదటి టీకా అని సెక్టార్ సూపర్వైజర్ పి లలితా సలోమీ తెలిపారు. మండలంలోని గోగులదిన్నె గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు చివరి రోజులో భాగంగా గోగులదిన్నె లోని మూడు అంగన్వాడీ సెంటర్ల లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ లలితా సలోమి తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లి కాన్పు అయిన గంటలోపు పిల్లలకు తల్లిపాలు పట్టించాలని, తర్వాత 7 వ నెల నుండి అదనపు ఆహారం పిల్లలకు లిక్విడ్ రూపంలో ఇవ్వాలని తెలిపారు. ఏ ఎన్ ఏం సునీత వ్యాధి నిరోధక టీకాల గురించి వివరించారు. అనంతరం అంగన్వాడి సెంటర్లోని తల్లులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని తల్లులు అంగన్వాడి వర్కర్స్ టీ మల్లేశ్వరి, కే లలితమ్మ, పి పార్వతి, ఆశా వర్కర్, అంగన్వాడి హెల్పర్లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# తల్లిపాలు అమృతంతో సమానం




అగ్ని న్యూస్,పెద్దారవీడు: తల్లిపాలు అమృతంతో సమానమని సిడిపిఓ పద్మావతి తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్స వాలలో భాగంగా సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో బద్వేడు పంచాయితీ ప్రగల్లపాడు గ్రామంలోని అంగన్వాడి కేంద్రం లో బుధవారం తల్లిపాల వారోత్సవాల ర్యాలీ ఘనంగా నిర్వహించారు. తల్లిపాల ఆవశ్యకత గురించి సూపర్వైజరు ఎన్ అంజమ్మ తల్లులకు వివరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే పిల్లలకు ముర్రుపాలు త్రాగించటం వలన కలిగే ప్రయోజనాలను తెలియజేశారు.ముర్రుపాలు బిడ్డకు టీకా వంటిదని తప్పనిసరిగా 24 నెలల వరకు తల్లిపాలు పట్టించాలని దీనితోపాటు పిల్లలకు అనుబంధ పోషకాహారము ఇస్తే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం యం ఎలిశమ్మ, ఆశా వర్కర్ ఎం ఆదినారాయణమ్మ, అంగనవాడి కార్యకర్తలు ఎం ఆవులక్క ,జి పద్మ బి సుమలత ,ఎం నాగమ్మ ఆయాలు గర్భవతులు,బాలింతలు కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆర్డిటి ఆధ్వర్యంలో బాలికలకు రూరల్ అథ్లెటిక్ పోటీలు



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల: మండల కేంద్రమైన దోర్నాల హైస్కూల్ లో బుధవారం ఆర్డిటి ఆధ్వర్యంలో రూరల్ గర్ల్స్ అథ్లెటిక్స్ గేమ్స్-బాలికలకు ఆర్ డి టి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంస్థ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని విద్యార్థినులలో మానసిక మనోధైర్యాన్ని నింపడంతో పాటు వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడం కోసం చదువుతోపాటు క్రీడలు కూడా నిర్వహించడం జరుగుతుందని సంస్థ ప్రతి నిధులు తెలిపారు.ఈ పోటీలలో పాల్గొన్న వారికి మెడల్స్ ప్రధానం చేయడం జరిగిందని, వీరిలో మొదట వచ్చిన వారిని అనంతపూర్ స్పోర్ట్స్ అకాడమీకి పంపించడం జరుగుతుందని డైరెక్టర్ నిరంజన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజినల్ డైరెక్టర్ నాగరాజు, దోర్నాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, వంశీ, గోపాల్, వేమయ్య, రాజరత్నం బాలికలు పాల్గొన్నారు.






# అంతరాలను పూరించి తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహిద్దాం

అగ్ని న్యూస్,కంభం: పట్టణంలోని 68వ అంగన్వాడి కేంద్రం నందు తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శోభారాణి మాట్లాడుతూ గర్భవతులకి బాలింతలకి తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. తల్లిపాలు తాగడం వలన వచ్చే లాభాల గురించి ముర్రుపాలతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తల్లికి బిడ్డకు అవినావ సంబంధం ఉంటుందని అన్నారు. డబ్బా పాలు వల్ల కలిగే నష్టాలను పిల్లల తల్లిదండ్రులను గర్భవతులు, బాలింతలకు వివరించారు.ఎం ఎల్ హెచ్ పి. స్వాతి మాట్లాడుతూ. పిల్లల తల్లులు తప్పనిసరిగా తమ పిల్లలకు తమపాలను పట్టాలని సూచించారు. ఆరు నెలల వరకు పిల్లలకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టి ఆరు నెలల తర్వాత పౌష్టికాహారంతో పాటు తల్లిపాలు రెండు సంవత్సరాల పాటు పిల్లలకు తల్లిపాలు పట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శోభారాణి, ఎం ఎల్ హెచ్ పి. స్వాతి, అంగన్వాడీ కార్యకర్త భారతి, ఆశా వర్కర్ శశికళ, పిల్లల తల్లిదండ్రులు, గర్భవతులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# కంభం చెరువు ను సందర్శించిన జిల్లా కలెక్టర్



అగ్ని న్యూస్,కంభం: చారిత్రక కంభం చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. బుధవారం గిద్దలూరు నియోజకవర్గం లో పర్యటించిన కలెక్టర్, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాతో కలిసి కంభం చెరువును పరిశీలించారు. ఈ చెరువుకు సంబంధించిన వివరాలను చారిత్రక నేపథ్యాన్ని అధికారులు ఈ సందర్భంగా ఆమెకు వివరించారు. 5917 ఎకరాలకు పైగా విస్తీర్ణం కలిగిన ఈ చెరువు కింద సుమారు 7వేల ఎకరాల ఆయకట్టు ఉన్నట్లు తెలిపారు. ఈ చెరువులో 2.952 టిఎంసిల నీటిని నిలువ చేసుకోవచ్చుని, ప్రస్తుతం 0.182 టీఎంసీల నీరు ఉందని తెలిపారు. చెరువు స్లూయిజ్ కు మరమ్మతులు పూర్తి చేశామని, ఈ చెరువు కట్టను సుందరీక రించేందుకు 67 లక్షల రూపాయల వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని ఇరిగేషన్ డి.ఈ.జాకీర్ అహ్మద్ వివరించ%ొఖ





# కారుకు సైడ్ ఇవ్వలేదని యువకుడిని చంపేశారు

## - ఈపూరుపాలెంలో కిరాతకం

అగ్ని న్యూస్,చీరాల: కారుకు సైడ్ ఇవ్వలేదని 18 ఏళ్ల యువకుడిని కత్తులతో అతికిరాతకంగా పొడిచిచంపిన సంఘటన మంగళవారం రాత్రి బాపట్ల జిల్లా ఈపూరుపాలెం-ఆదినారాయణపురం మధ్య చోటుచేసుకుంది. మృతుడి స్నేహితుడు మనోజ్ తెలిపిన వివరాల మేరకు.మనోజ్,సయ్యద్ ఆరిఫ్ (18) ఇద్దరూ స్నేహితులు.మనోజ్ బైక్ పై,ఆరిఫ్ సైకిల్ పై మాట్లాడుకుంటూచీరాల నుంచి ఈపూరుపాలెం వస్తున్నారు.వెనుక నుంచి వస్తున్న ఓ పెద్ద కారు చీరాల నుంచి బాపట్ల వైపు వెళ్తుంది.అందులో ఐదుగురుయువకులున్నారు.వాళ్ల కారుకు సైడ్ ఇవ్వలేదని ఆరిఫ్ ఘర్షణకు దిగారు.వెంటనే కారులోఉన్న కత్తులు తీసుకుని ఆరిఫ్పై విచక్షణారహితం గా పొట్ట,మెడ, గుండెలపై పొడిచారు.తీవ్రంగా గాయపడ్డ ఆరిఫ్ ను చీరాల ఏరియా వైద్యశాలకుతరలించగా అప్పటికే ఆరిఫ్ మరణించాడు. మృతుడి తండ్రి చీరాలలో వస్త్ర దుకాణ యజమానికి కారు డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.సైడ్ ఇవ్వలేదనిచంపారా,లేక పక్కా ప్లాన్ తో చంపారా అనేది పోలీసులు విచారణలో తేలాల్సి ఉంది.సంఘటనా స్థలాన్ని టూటౌన్ సీఐ సోమశేఖర్పరిశీలించి కేసు నమోదు చేశారు. ఇది ఇలా ఉంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఉన్న నేపథ్యంలో హత్య జరగడంతో ఎటువంటి అల్లర్లు జరగకుండా ఉండే విధంగా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.ఎది ఏమైనా బాపట్ల జిల్లా చీరాల కేంద్రాల నేరాలకు కేరాఫ్ గా మారిందని చెప్పవచ్చు.ఇప్పటికే వరుస హత్యాలతో చీరాల-ఈపురుపాలెం ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు.

# తల్లిపాల వారోత్సవాల ముగింపు

అగ్ని న్యూస్, తర్లుపాడు:మండలంలోని తాడి వారి పల్లి సచివాలయంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెల్త్ సూపర్వైజర్ ఎస్.కె కాలేషా,ఏఎన్ఎం సిహెచ్ గాలెమ్మ, ఎం ఎల్ హెచ్ పి ఏ ప్రియాంక,కార్యకర్తలు జి నారాయణ రెడ్డి కే సందీప్ వెంకటలక్ష్మి హసీన్ బి, ఆయాలు లు హాజరై తల్లులకు తల్లిపాల గురించి అవగాహన కల్పించారు.

# ఆధార్ కేంద్రం ప్రారంభించిన కందుల రామిరెడ్డి



అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి ప్రభుత్వ అనుబంధ ఆధార్ కేంద్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆధార్ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్రవాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.వీరిని పాఠశాల హెచ్ఎం మునగాల చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు సాదరంగా ఆహ్వానించారు.

